క్లుప్తంగా

పైబోయిన కుటుంబానికి పలువురు పరామర్శ



పైబోయిన విజేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న గుబ్బల తమ్మయ్య

అత్తిలి: పితృవియోగంతో బాధపడుతున్న అత్తిలి మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ కుటుంబ సభ్యులను గురువారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. పైబోయిన విజేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, కొమ్మర ఉపసర్పంచ్ మన్యం దానారావు, దువ్వ సర్పంచ్ అడ్డాబాబు, కొమ్మర సర్పంచ్ మంతెన రామసీత, శ్రీనురాజు, కొమరవరం సర్పంచ్ కరబండి రాజేష్, సురేష్, బల్లిపాడు, ఉనికిలి సొసైటీ చైర్మన్‌లు గుబ్బల ఆంజనేయులు, వట్టికూటి సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన నాయకులు పరామర్శించినవారిలో ఉన్నారు.

నైతికతతో ఉన్నత సమాజం



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం: మానవత నైతికతతోనే ఉన్నత సమాజం సాధ్యమవుతుందని జమాతె ఇస్లామి హింద్ నాయకులు చెప్పారు. సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 20 తేదీ వరకు మానవత నైతికత అనే నినాదంతో జాగృతి ఉద్యమాన్ని నిర్వహిస్తామని గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీంముజుహీద్, పట్టణ అధ్యక్షుడు సర్దార్ ఖాన్, సభ్యులు మహబూబ్ భాషా, హనీఫ్, సుల్తాన్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంజీదా బేగం , నసీమా, గౌసియా, అఫ్రీన్ పాల్గొన్నారు.

యశ్వంత్‌కు అభినందనలు



యశ్వంత్‌ను అభినందిస్తున్న కళాశాల కమిటీ సభ్యులు

తాడేపల్లిగూడెం అర్బన్: జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవంలో రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన పేరెడ్‌లో పట్టణానికి చెందిన వాసవి డిగ్రీ కళాశాల విద్యార్థి బొప్పన యశ్వంత్‌కుమార్ పాల్గొనడం అభినందనీయమని కళాశాల చైర్మన్ ఎస్‌వీ రమణరావు తెలిపారు. పేరెడ్‌లో మూడవస్థానం సాధించడం సంతోషకరమన్నారు. ఈతరహా విజయాలను మరిన్ని సాధించాలన్నారు. తోటి విద్యార్థులకు యశ్వంతను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్‌కుమార్‌ను ప్రిన్సిపల్ ఎం రామకృష్ణ తదితరులు అభినందించారు. తమ విద్యార్థి యశ్వంత్‌కు ఈ అవకాశం కల్పించిన రెడ్‌క్రాస్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

రామాలయానికి విరాళం అందజేత



రామాలయానికి రూ.70వేలు విరాళం అందజేస్తున్న దాత కామేశ్వరి

తాడేపల్లిగూడెం: పట్టణంలోని రామారావుపేటలోని చలంచర్ల వీధిలో నిర్మిస్తున్న రామాలయంలో బోరు ఏర్పాటుకు పట్టణానికి చెందిన మేడూరి సీతారామయ్య భార్య కామేశ్వరి రూ.70 వేలను విరాళం అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎస్‌వి.రమణరావుకు ఈ విరాళం అందచేశారు.

సుకన్య పథకం చిన్నారులకు మేలు

సాక్షి, భీమవరం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం చిన్నారులకు పేదలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భీమవరం హెడ్‌పోస్ట్‌మాస్టర్ అప్పీబాబు చెప్పారు. గురువారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దాతల సహకారంతో 26 మంది పేదలకు రూ.6,500 చెల్లించి సుకన్య అకౌంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకౌంట్ ప్రారంభించడానికి లబ్ధిదారులు ఒక్కొక్కరు కనీసం రూ. 250 చొప్పున చెల్లించాలని సుకన్య పథకంపై అవగాహన కల్పించారు.

గర్భిణులకు పరీక్షలు

పాలకోడేరు: స్థానిక పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ ద్వారా ప్రతి నెలా 9న గర్భిణీలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ సీహెచ్‌వీ రంగమనాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం కూడా ఆస్పత్రి వద్ద గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ నిరంజని, సీహెచ్‌ఓ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

మలేరియా సబ్ యూనిట్ అధికారి
వై. వీ. లక్ష్మణరావు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారి

పెంటపాడు: పరిసరాల శుభ్రతకు, ఆరోగ్యరక్షణకు ప్రతి ఒక్కరూ తప్పక డ్రైడే పాటించాలని, తద్వారా దోమల నియంత్రణ సాధ్యమవుతుందని గూడెం మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై.వీ. లక్ష్మణరావు పేర్కొన్నారు. ముదునూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో గురువారం ప్రత్తిపాడు, అలంపురం, రాచర్ల, వల్లూరుపల్లి, గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించారు. వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాల్లో భాగంగా కీటక నియంత్రణ చర్యలు, పరిసరాల శుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ మలేరియా నివారణలో భాగంగా ప్రజలు దోమల తెరలు వాడాలన్నారు. కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు. ఇంటి లోపల, బయట నీరు నిలువలేకుండా చూసుకోవాలన్నారు. నీటి తొట్టెలను ప్రతి వారంరోజులకు ఒకసారి ఖాళీచేసి కడిగి తిరిగి నింపుకోవాలన్నారు. ఫీవర్స్ ఉంటే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలంపురంలో గ్రామ ఆరోగ్యకార్యదర్శి కాంతామణి, అన్నపూర్ణ, సాయికుమారి, మృదుల ఆరోగ్య సహాయకులు శ్రీనివాసశర్మ, రమణ, కాంతారావు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కారుమూరి పరామర్శలు



శ్రీరామారావు చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి కారుమూరి



తణుకులో మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: మండలంలోని కె.ఇల్లిందలపర్రు, నారాయణపురం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుల కుటుంబాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వర రావు గురువారం పరామర్శించారు. కె.ఇల్లిందల పర్రు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గద్దె శ్రీరామారావు, నారాయణపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మామిడిశెట్టి గంగాధర రావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. పార్టీ కష్టకాలంలో ఎన్నో సేవలు అందించి పార్టీ విజయానికి వారు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఆ కుటుంబాలకు అన్ని విధాలుగా, అన్ని వేళలా అండగా ఉంటానని మంత్రి కారుమూరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మత్స సుబ్బరాజు, కె.ఇల్లిందల పర్రు, తూర్పువిప్పర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, సైపురెడ్డి పెద్దిరాజు, తణుకు పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, మామిడిశెట్టి శ్రీను, మామిడిశెట్టి నాగరాజు, చోడే జోషి పాల్గొన్నారు.

మంత్రి కారుమూరి పరామర్శ

తణుకు అర్బన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తణుకు వాసి శీతల శ్రీదేవి మృతికి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. పెంటపాడు మండలం అల్లంపురం జాతీయరహదారిపై ఈనెల 8వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీదేవి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి సోదరుడు మట్టపర్తి కనకేశ్వరరావును గురువారం మంత్రి కారుమూరి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన్న సూర్య, ప్రధాన కార్యదర్శి సప్పా బలరామకృష్ణ ఉన్నారు.

మౌనికకు అభినందనలు



ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు సభ్యురాలిగా నియమితులైన బోడపాటి మౌనిక తరుణ్‌ను పుష్పగుచ్ఛాలు అందించి అభినందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర నాయకులు

తణుకు టౌన్: ప్రముఖ పుణ్య క్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్టీ బోర్డు సభ్యురాలిగా నియమితులైన తణుకు రూరల్ మండలం మండపాక గ్రామానికి చెందిన బోడపాటి మౌనిక తరుణ్‌ను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. గురువారం ద్వారకా తిరుమలలో ట్రస్టీ బోర్డు సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన బోడపాటి మౌనిక తరుణ్‌ను, జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాటి వీర్రాజులను మండపాకలోని ఆమె నివాసంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఎం నాగార్జున, సొసైటీ అధ్యక్షురాలు యెన్నేటి విజయ మూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, ఎంపీటీసీ సభ్యులు కాళ్ల సన్యాసిరావు, నాయకులు పెండ్యాల మణికంఠ, మండా సత్తిబాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ద్వారకా తిరుమలలో ప్రమాణ స్వీకారోత్సవానికి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



మౌనికను సత్కరించిన మంత్రి కారుమూరి

మంత్రి కారుమూరిని కలిసిన బోర్డు సభ్యురాలు మౌనిక

తణుకు అర్బన్: ద్వారకాతిరుమల దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్సార్ సీపీ తణుకు మండల మాజీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు కోడలు బోడపాటి దేవి మౌనిక గురువారం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మౌనికను మంత్రి కారుమూరి దుశ్శాలువాతో సత్కరించి, దైవసమక్షంలో నిర్వర్తించే బాధ్యతలు అందరి మన్ననలు పొందేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి వీర్రాజు, కె.ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభం

అత్తిలి: బల్లిపాడు గ్రామంలో శ్రీకాశీవిశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నవగ్రహ మండపంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈనెల 10 నుంచి జరగనున్నాయని ఆలయ అర్చకులు బాదంపూడి సోమశేఖరశర్మ తెలిపారు. శుక్రవారం ఉదయం గణపతిపూజ, అంకురార్పణ, 11న హోమ పూజలు, గ్రామ ప్రదక్షిణం, జలాధివాసం, ధాన్యాధివాసం, 12న విగ్రహ ప్రతిష్ఠాపన శాంతికల్యాణం పూజలు జరుగుతాయని చెప్పారు.

13న చింతపల్లిలో యుపీఎఫ్ సర్వసభ్య సమావేశం

పెంటపాడు: ఈనెల 13న చింతపల్లి గ్రామంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపీఎఫ్) సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు పాస్టర్ సాల్మన్ ఆర్. మల్లిపూడి ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లిలోని కొత్త వాటర్ ట్యాంక్ వద్ద నున్న జెకర్యా ప్రార్థనామందిరంలో ఉదయం 9 గంటలకు జరిగే ఈ సమావేశానికి యుపీఫ్ అధ్యక్ష, గౌరవ అధ్యక్షుడు మల్లిపూడి జైబాబు, బిషప్ ఐజక్ ముగ్గళ్లలు పాల్గొంటారన్నారు. సభ్యులు విధిగా పాల్గొనాలని ఈ సందర్భంగా సాల్మన్ కోరారు.

బీజేపీ సమావేశం

పెంటపాడు: బీజేపీ ఉన్నతికి ప్రతి కార్యకర్తా కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. ముదునూరు గ్రామంలో మండల స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షుడు దత్తు ప్రసాద్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుతీగపాడులో ఉపసర్పంచ్ పదవి పొందిన గురురామారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరిశే సోమేశ్వరరావు, పార్టీ ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదపోలు వీరరాఘవులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఇరగవరం: మండలంలోని రేలంగి శివారు చుక్కావారితోట, బొబ్బరాజుపాలెం గ్రామాల్లో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాణిక్యాంబ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై మహిళలు, యువతులకు అవగాహన కల్పించారు. చిన్నవయసుల్లో వివాహాలు చేసుకోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పెళ్లి వయసు వచ్చాకనే వివాహం చేసుకోవాలన్నారు. దీనివల్ల పిల్లలు సక్రమంగా పుడతారన్నారు. చిన్నవయసుల్లో వివాహాలు చేసుకోవడంవల్ల గర్భా ధారిత వ్యాధులు వచ్చి ఆపరేషన్లు పడే ప్రమా దం ఉందన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఐసీడీఎస్, సచివాలయం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు

చీఫ్‌విప్ ప్రసాదరాజు



కొప్పర్రులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గృహసారథులు ప్రతీ ఇంటికి తీసుకువెళ్ళేలా కృషి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. గురువారం నరసాపురం మండలం కొప్పర్రులో ఏర్పాటు చేసిన సమావేశంలో కె.బేతపూడి, మల్లవరం, లిఖితపూడి, కొప్పర్రు 1, 2 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహ సారథుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నరసాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిట్టవరం, నవరసపురం, రుస్తుంబాదా, సీతారామపురం, వైఎస్‌పాలెం పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందించాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. అంతేకాక నరసాపురం నియోజకవర్గంలో చేపట్టిన, పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా అందిస్తున్న పథకాలను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ తీగల చోరీ

పాలకోడేరు: ట్రాన్స్ఫార్మర్లు ఉపయోగించే విద్యుత్తు తీగలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించకపోయారని ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన సంఘటన ఇది. మోగల్లు జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో తీగలు ఈ నెల 6 ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకునిపోయారు . దీనిపై ఎలక్ట్రికల్ ఏఈ ఆర్‌వీ అప్పారావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.20,000 ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

ఆకివీడు: రబీ సాగు చేసే రైతులు పంట నమోదు చేయించుకున్న తరువాత ఈకేవైసీ (వేలిముద్ర) తప్పనిసరిగా వేయాలని మండల వ్యవసాయాధికారిణి ఎమ్మార్పీ ప్రియాంక విజ్ఞప్తి చేశారు. గురువారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈకేవైసీ పూర్తయిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు రైతు భరోసా, సున్నా వడ్డీ, పంట నష్ట పరిహారం, పంటల బీమా, ధాన్యం కొనుగోలు, మద్దతు ధర లభిస్తాయని పేర్కొన్నారు. రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ వేయాలని కోరారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్

వీరవాసరం: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల కోసం ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ నిర్వహిస్తున్నామని వీరవాసరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మణిత్యాగి తెలియజేశారు. స్థానిక సచివాలయం 3 పరిధిలో(వెళ్ళమ్మ చెర్వు) వద్ద గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చికిలే మంగతాయారు పాల్గొన్నారు.

ఉద్యోగులకు న్యాయం చేస్తా



దూరవిద్యా కేంద్రం ఉద్యోగులతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: గోయంకా మహిళా కళాశాలలో నిర్వహిస్తు న్న దూరవిద్యాకేంద్ర ఉద్యోగులకు న్యాయం చేస్తానని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ హామీ ఇచ్చా రు. గురువారం మంత్రి కొట్టును కలిసిన ఉద్యోగులు తమకు వేతన బకాయిలను ఇప్పించాలని కోరారు. ఈసమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం అందిస్తామని మంత్రి కొట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో దూరవిద్యాకేంద్రం ప్రిన్సిపాల్ వానపల్లి పంచాక్షరి, సిబ్బంది సిహెచ్ పద్మజ, శ్రీనివాస్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

నందీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు కొట్టుకు ఆహ్వానం

తాడేపల్లిగూడెం అర్బన్: మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల మహానందీశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ ఈవో చంద్రశేఖరరెడ్డి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు కొట్టుకు వేదమంత్రాలో ఆశీర్వచనం అందించారు. కొట్టును కలిసిన వారిలో ప్రధానార్చకులు జనార్దన శర్మ, ఎఇఓ మధు, సూపరింటెండెట్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఆర్ సత్యవతి

తణుకు టౌన్: మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఆర్ సత్యవతి కోరారు. గురువారం తణుకులోని ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, లిక్కర్, హెరాయిన్ వంటి మత్తు పదార్ధాలకు ఎలా ఆకర్షితులవుతున్నారో వివరించారు. మత్తు పదార్థాలు వాడటం ద్వారా విద్యార్థుల భవిష్యత్ ఎలా నాశనమవుతుందో విద్యార్థినులకు వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారడానికి సెల్ ఫోన్‌లు, సినిమాలు మానశిక ఒత్తిడి కూడా కారణమని చెప్పారు. విద్యార్థినులు మత్తు పదార్థాలకు దూరంగా వుండటమే కాకుండా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈబీ ఎస్సై టీ వెంకటేశ్వరరావు, యాంటి గ్రడ్ కమిటీ సభ్యులు యూ లక్ష్మీసుందరిబాయి, కేవీ రామకృష్ణ, కె వెంకటరెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌కు పెన్షనర్ల వినతి



మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం అధ్యక్షులు హరికుమార్

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఐదు వాయిదాల డీఏలను, నాలుగు వాయిదాల పీఆర్సీలను అందజేయాలని పెన్షనర్ల సంఘం సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరుతున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో అధ్యక్షుడు హరికుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ప్రతీ నెలా 1వతేదీన పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. బడ్జెట్ సమావేశాల్లో పెన్షనర్ల విషయంపై ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందచేయాలి

తాడేపల్లిగూడెం పరిధిలో 2,100 మంది పెన్షనుదారులు ఉన్నారని హరికుమార్ తెలిపారు. వీరందరూ ఫిబ్రవరి నెలాఖరు నాటికి లైఫ్ సర్టిఫికెట్లును సంఘ భవనంలో అందజేయాలని అన్నారు. పెన్షను ఐడి, ఆధార్‌కార్డుల వివరాలతో సంఘ కార్యాలయానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వైవీ సత్యనారాయణ, కోశాధికారి ఎండీ ముస్తాఫా, వీకే వీరారావు, అర్జునరావు, గరికపాటి శర్మ, బి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం పంపిణీ



తణుకులో హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న డా. రామకృష్ణ

తణుకు అర్బన్: హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు పోషకాహారం, నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని సేఫ్ కేర్ సెంటర్ వైద్యాధికారి డా. సుంకవల్లి రామకృష్ణ అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని సేఫ్ కేర్ సెంటర్‌లో గురువారం 35 మంది హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు పారిశ్రామికవేత్త, గౌతమీ సాల్వెంట్ అధినేత మల్లిన రామచంద్రరావు సౌజన్యంతో నిత్యావసరాలు, పోషకాహారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఏడాది పాటు ప్రతినెలా ఈ సాయం అందించేందుకు రామచంద్రరావు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. హెచ్‌ఐవీ బాధితులు మంచి పోషకాహారం తీసుకోవడం వలన వారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్ కేర్ సెంటర్ సిబ్బంది, గౌతమి సాల్వెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులు పోరాటాలు చేయాలి



ఉల్లిపాయల మార్కెట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లిగూడెం: సమస్యల పరిష్కారంకోసం కార్మికులు పోరాటం చేయాలని గురువారం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ఉల్లిపాయల మార్కెట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా నాయకులు చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావులు మాట్లాడుతూ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఈ చట్టం ద్వారా కార్మికులకు రావాల్సిన రాయితీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాలకవర్గాలు అమలు చేస్తున్న విధానాలు కార్మికులకు నష్టమన్నారు. ఈ సమస్యల మీద ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా చంద్రరావు, చిర్ల పుల్లారెడ్డి, సత్తి కోదండరామిరెడ్డి, బంకురు నాగేశ్వరరావు, అల్లు సుబ్బారావు, రాము, రమణ, పెద్దిరాజు పాల్గొన్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

ఆకివీడు: మండలంలోని అజ్జమూరు గ్రామానికి చెందిన నీలాది నిర్మల తన భర్త జయపాల్ వేధిస్తున్నాడని, చంపేస్తానని బెదిరిస్తున్నాడని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కే.రాజారెడ్డి చెప్పారు. అనుమానంతో వేధిస్తున్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.